ప్రభాత
# ఉదయం
తెలుగు దినపత్రిక

రిపోర్టర్లు కావలెను

అత్యంత ప్రజాదరణ పొందిన ప్రభాత ఉదయం
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ వ్యాప్తంగా
జిల్లా, మండల మరియు నియోజకవర్గాల వారీగా
రిపోర్టర్లు కావలెను.

ఉదయం
సంప్రదించండి
ఫోన్: 93910 89608

సంపుటి: 4 | సంచిక: 177 | పేజీలు: 6 | వెల: రూ.3/- | ఆదివారం 4 అక్టోబర్ 2026 | ఎడిటర్: ఎం.దామోదర్ రెడ్డి

# ఆసుపత్రుల నిర్మాణాల్లో వేగం పెంచండి

## నిర్మాణం పూర్తయ్యే నాటికి... సిబ్బంది కొరత ఉండకూడదు

### సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

### అన్ని రకాల వైద్య సేవలు అందుబాటులో ఉండాలి

### ప్రతివారం పురోగతిపై సమీక్ష నిర్వహించాలి



**హైదరాబాద్, అక్టోబర్ 3 (ప్రభాత ఉదయం)**

ఎల్బీనగర్, అల్వాల్, వరంగల్, ఉస్మానియా ఆస్పత్రుల నిర్మాణ పనుల్లో వేగం పెంచాలని సీఎం రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. ఆస్పత్రుల్లో వైద్యులు, ఇతర సిబ్బంది అవసరాలను గుర్తించి నియామక ప్రక్రియను చేపట్టాలని సూచించారు. ఆస్పత్రుల నిర్మాణం పూర్తయ్యే నాటికి సిబ్బంది కొరత లేకుండా చూడాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్) సంజయ్ జాజును ఆదేశించారు.

**అన్ని రకాల వైద్య సేవలు అందుబాటులో ఉండాలి**

విద్య, వైద్య శాఖలపై సీఎంవో అధికారులతో సమీక్ష నిర్వహించిన ముఖ్యమంత్రి, అధికారులకు కీలక ఆదేశాలిచ్చారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో అవసరమైన అత్యాధునిక పరికరాలను కొనుగోలు చేయాలని సూచించారు. ఆస్పత్రుల నిర్మాణం పూర్తయ్యేనాటికి అన్ని రకాల వైద్య సేవలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు.

**ప్రతివారం సమీక్ష నిర్వహించాలి**

కలెక్టర్లతో పాటు అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించాలని సీఎం ఆదేశించారు. ప్రభుత్వ పాఠశాలలు, సోషల్ వెల్ఫేర్ హాస్టల్స్, ఆస్పత్రులను సందర్శించాల్సిందేనని స్పష్టం చేశారు. జిల్లాస్థాయిలో ప్రతీ వారం సమీక్ష నిర్వహించాలని నిర్దేశించారు. సీజనల్ వ్యాధులపై అధికారులు అప్రమత్తంగా ఉండాలని సీఎం సూచించారు. పాఠశాలల్లో అవసరమైన చోట మరమ్మతు పనులను చేయాలన్నారు.

గ్లోబల్ సమ్మిట్ ఏర్పాట్లు, అతిథులు, పెట్టుబడుల విషయంలో పకడ్బందీగా ప్రణాళికలు సిద్ధం చేయాలని సీఎం సూచించారు. త్వరలోనే ఏర్పాట్లను పరిశీలిస్తానని చెప్పారు. ఈ సమీక్షలో ఎంపీ వేంనరేందర్‌రెడ్డి, సలహాదారు రామకృష్ణారావు, డీజీపీ సీవీ ఆనంద్, సీఎంవో ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



పిల్లల ఆన్‌లైన్ భద్రతకు

# ప్రత్యేక ఫ్రేమ్‌వర్క్

రేవంత్ రెడ్డి

### ఆన్‌లైన్‌లో పిల్లల సేఫ్టీ.. అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి కీలక ఆదేశాలు.. మహిళలు, పిల్లల రక్షణే ప్రభుత్వ ప్రథమ ప్రాధాన్యత అని వెల్లడి

### సైబర్ క్రైమ్‌కు 1930, చైల్డ్ హెల్ప్‌లైన్‌కు 1098 నంబర్లు గుర్తుంచుకోవాలని సూచన

**హైదరాబాద్, అక్టోబర్ 3 (ప్రభాత ఉదయం)**

డిజిటల్ యుగంలో సైబర్ నేరాల నుంచి పిల్లలకు రక్షణ కల్పించేందుకు తెలంగాణ ప్రభుత్వం కీలక చర్యలకు శ్రీకారం చుట్టింది. పిల్లల ఆన్‌లైన్ భద్రత కోసం ఒక సమగ్ర ఫ్రేమ్‌వర్క్‌ను వెంటనే రూపొందించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. హైదరాబాద్‌లో జరిగిన నేషనల్ లీగల్ సర్వీసెస్ అథారిటీ (నల్సా) సౌత్ జోన్ రీజనల్ కాన్ఫరెన్స్‌లో ఆయన ఈ ఆదేశాలు జారీ చేశారు. ఆన్‌లైన్‌లో పిల్లలు ఎక్కువ సమయం గడుపుతున్నారని, అక్కడ ఎదురయ్యే ప్రమాదాలపై వారికి సరైన అవగాహన ఉండటం లేదని సీఎం ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో, తెలంగాణ హైకోర్టు, రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థతో సంప్రదింపులు ..మిగతా 2లో



ఆసియా క్రీడల్లో... భారత్‌కు

# పతకాల పంట

### క్రికెట్ లో పాకిస్తాన్‌పై 13 పరుగుల తేడాతో విజయం

### 21 స్వర్ణాలు సహా 85 పతకాలు

### 4వ స్థానంలో నిలిచిన భారత్

### చివరిరోజూ భారత్‌కు పథకాల పంట

### ముగిసిన జపాన్ ఆసియా క్రీడలు

**న్యూఢిల్లీ, అక్టోబర్ 3 (ప్రభాత ఉదయం)**

రెండు రోజుల క్రితం పతకాల పట్టికలో భారత్ టాప్-10లో కూడా లేదు. తర్వాత పుంజుకొని టాప్-5లోకి దూసుకొచ్చింది. ఆరంభంలో ఆశించిన స్థాయిలో రాణించలేకపోయినా.. చివరి రెండు రోజుల్లో భారత క్రీడాకారులు అద్భుతాలు చేశారు. వరుసగా స్వర్ణాలు సాధిస్తూ పతకాల వేటలో కొత్త ఊపు తీసుకొచ్చారు. హాకీ, క్రికెట్ నుంచి ఆర్చరీ, బాక్సింగ్, రెజ్లింగ్ వరకు సత్తా చాటారు. మొత్తంగా 21 స్వర్ణాలు సహా 85 పతకాలతో ఆసియా క్రీడల ప్రస్థానాన్ని 4వ స్థానంతో ముగించారు. కొన్ని విభాగాల్లో నిరాశ ఎదురైనా మరికొన్ని క్రీడల్లో సరికొత్త చరిత్ర సృష్టించారు.ఆసియా క్రీడల్లో భారత్ ప్రస్థానం ఒడుదొడుకులతో సాగింది. గురువారం నాటికి ఖాతాలో 10 స్వర్ణాలు మాత్రమే ఉన్నాయి. పతకాల పట్టికలో టాప్-10 కింద నిలిచింది. అయితే చివరి రెండు రోజుల్లో సీన్ మారిపోయింది. క్రికెట్, హాకీ జట్లు పసిడి పతకాలు సాధించాయి. ఆర్చరీ, బాక్సింగ్, రెజ్లింగ్‌లోనూ భారత క్రీడాకారులు మెరిశారు. దీంతో చివరి రెండు రోజుల్లోనే మరో 11 స్వర్ణాలు ఖాతాలో చేరాయి. భారత్ టాప్-5లోకి దూసుకొచ్చింది.ఈసారి భారత హాకీ జట్లు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. మహిళల జట్టు 44 ఏళ్ల నిరీక్షణకు తెరదించుతూ స్వర్ణం గెలుచుకుంది. పురుషుల జట్టు కూడా మలేసియాపై 5-1తో ఘన విజయం సాధించి టైటిల్‌ను నిలబెట్టుకుంది. ఒకే ఆసియా క్రీడల్లో పురుషులు, మహిళల జట్లు స్వర్ణాలు గెలవడం ఇదే తొలిసారి. ఈ విజయాలతో రెండు జట్లూ 2028 లాస్‌ఏంజెల్స్ ఒలింపిక్స్‌కు నేరుగా అర్హత సాధించాయి. క్రికెట్‌లోనూ పురుషులు, మహిళలు స్వర్ణాలు గెలిచి భారత్ ఖాతాలో పసిడి పతకాలు జమ చేశారు. కబడ్డీలోనూ ఇరు జట్లు స్వర్ణ విజేతలుగా నిలిచాయి. ఆర్చరీలో భారత క్రీడాకారులు అద్భుత ప్రదర్శన చేశారు.

# ప్రభుత్వ రవాణా మరింత సులభతరం

### ఆర్టీసీ-మెట్రో కామన్ పాస్ కొనుగోలు చేసి ప్రయాణించిన తెలంగాణ మంత్రులు

### డే పాస్‌తో ఆర్టీసీ బస్సు, మెట్రో రైలులో ప్రయాణించిన మంత్రులు

### బస్సులో బేగంపేట మెట్రోకు చేరుకున్న మంత్రులు

### జూబ్లీహిల్స్ చెక్ పోస్టు వరకు మెట్రో రైలులో ప్రయాణం



**హైదరాబాద్, అక్టోబర్ 3 (ప్రభాత ఉదయం)**

తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క పలువురు మంత్రులతో కలిసి ఈరోజు మెట్రో రైలు, ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించారు. ఈ సందర్భంగా భట్టివిక్రమార్క మాట్లాడుతూ, ప్రజలకు ప్రభుత్వ రవాణాను మరింత సులభతరం చేయడం కోసం ఆర్టీసీ-మెట్రో కామన్ పాస్ తీసుకొచ్చినట్లు తెలిపారు. భవిష్యత్తులో దీనిని ఆటోలు, క్యాబ్‌లకు అనుసంధానించే ఆలోచనలో ఉన్నట్లు చెప్పారు. శనివారం ..మిగతా 2లో

22ఎ సమస్యల పరిష్కారంపై

# నిరంతరం మానిటరింగ్

### నాలా రుసుము చెల్లింపుతో... భూముల రిజిస్ట్రేషన్లు

### ముఖ్యమంత్రి హామీల అమలు, ఉత్తర్వులు జారీ

### రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కీలక ప్రకటన

**హైదరాబాద్, అక్టోబర్ 3 (ప్రభాత ఉదయం)**

కొన్ని దశాబ్దాలుగా ప్రజలు ఎదుర్కొంటున్న సంక్లిష్టమైన భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం మరో కీలక అడుగు వేసిందని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. వ్యవసాయ భూములుగా ఉన్న పట్టా భూములు, అనంతరం నివాస వినియోగంలోకి వచ్చినప్పటికీ నాలా ప్రక్రియ పూర్తికాక రిజిస్ట్రేషన్లు నిలిచిపోయిన భూముల సమస్యకు పరిష్కారం చూపుతూ శనివారం మెమో జారీ చేసినట్లు వెల్లడించారు. ఈ మేరకు మెమో నెంబర్ 48062/ఖూజ/ఎ 1/2026 ద్వారా జిల్లా కలెక్టర్లకు స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేసినట్లు ఆయన పేర్కొన్నారు. నాలా ప్రక్రియ పూర్తి కాకపోవడం వల్ల రెవెన్యూ రికార్డుల్లో వ్యవసాయ భూమిగానే ఉండి, 22 ఎ, లో ఉన్న నివాస పట్టా భూముల విషయంలో ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ..మిగతా 2లో






## వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేస్తానో లేదో తెలియదు : అక్బరుద్దీన్ ఓవైసీ

**హైదరాబాద్, అక్టోబర్ 3 (ప్రభాత ఉదయం)**

వచ్చే ఎన్నికల్లో పోటీ అంశంపై ఎంఐఎం శాసనసభా పక్షనేత అక్బరుద్దీన్ ఒవైసీ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేస్తానో లేదో తెలియదు అని వ్యాఖ్యానించారు. పాతబస్తీ రాజకీయాల్లో కీలక నేతగా గుర్తింపు పొందిన ఎంఐఎం ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఓవైసీ చేసిన తాజా వ్యాఖ్యలు రాజకీయ వర్గాల్లో ఆసక్తికర చర్చకు తెరలేపాయి. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో తాను పోటీ చేస్తానో లేదో తెలియదని, ప్రస్తుతానికి ఎన్నికల్లో పోటీ చేయాలనే ఆలోచన కూడా లేదని ఆయన చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు హాట్‌టాపిక్‌గా మారాయి. 'నేను ముసలోడిని అయిపోయాను. వచ్చే ఎన్నికల్లో పోటీ చేస్తానో లేదో తెలియదు. అసలు పోటీ చేయాలనే ఆలోచన కూడా లేదు' అని అన్నారు. అక్బరుద్దీన్ ఓవైసీ ఆల్ ఇండియా మజ్లిస్-ఎ-ఇత్తెహాదుల్ ముస్లిమీన్(ఎంఐఎం) పార్టీ ..మిగతా 2లో

# అనంతగిరి బస్సు ప్రమాద బాధితులకు ఎమ్మెల్యే జిఎంఆర్ అండ





### బాధితుల చికిత్స కోసం రూ.2 లక్షలు చెల్లింపు.. వైద్య ఖర్చులు భరిస్తానని హామీ

**పటాన్ చెరు, అక్టోబర్ 3 (ప్రభాత ఉదయం):**

అనంతగిరి బస్సు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి వికారాబాద్‌లోని ఈషా ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న పటాన్ చెరు మండలం క్యాసారం గ్రామానికి చెందిన క్షతగాత్రులను పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి పరామర్శించారు. వైద్యులతో మాట్లాడి వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, వారికి ధైర్యం చెప్పారు. బాధితులకు మెరుగైన వైద్యం అందించేందుకు ఆసుపత్రి యాజమాన్యానికి రూ.2 లక్షల మొత్తాన్ని చెల్లించారు. క్షతగాత్రులు పూర్తిగా కోలుకునే వరకు అవసరమైన వైద్య సేవలు అందించాలని, వారిని కంటికి రెప్పలా చూసుకోవాలని ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి వైద్యులకు సూచించారు. అవసరమైన వైద్య ఖర్చులను తానే భరిస్తానని బాధిత కుటుంబాలకు ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ప్రమాదంలో గాయపడిన వారికి అండగా నిలుస్తామని, వారికి అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటామని తెలిపారు. ఈ సందర్భంగా బాధితులు, వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పిస్తూ, త్వరగా కోలుకోవాలని ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి ఆకాంక్షించారు.

# 3 శాతం ఉన్నోళ్లు ఏలాలా?
# 70 శాతం ఉన్న బీసీలు ఓట్లేసి చావాలా?





### గద్వాల దొరల రాజకీయంపై తీన్మార్ మల్లన్న తీవ్రగ్రహారం!

### గద్వాలలో 1.77 లక్షల బీసీ ఓట్లు ఉంటే.. 10 వేల ఓట్లు ఉన్నోళ్లు పెత్తనం చేస్తారా?

### రాత్రి పూట రాజకీయ దొంగలంతా ఒకటై బీసీ బిడ్డ సరితను ఓడించారు!

### పార్టీల జెండాలు మార్చే నాయకులకు గుణపాఠం చెప్పాలి

### బీసీ రిజర్వేషన్లు అమలులో ప్రభుత్వం విఫలం

### బీసీల రాజ్యాధికారం సాధించి తీరుతాం: ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న హెచ్చరిక

**గద్వాల జిల్లా ప్రతినిధి, ఆగస్టు3(ప్రభాత ఉదయం)**

"గద్వాల నియోజకవర్గాన్ని తమ తాతముత్తాతల నుంచి వచ్చిన సొంత జాగీరులా భావిస్తూ, కొద్దిపాటి జనాభా ఉన్న వర్గాలు దశాబ్దాలుగా పెత్తనం చెలాయిస్తుంటే.. 70 శాతానికి పైగా ఉన్న బీసీలు కేవలం ఓట్లేసే బానిసలుగా మిగిలిపోవాలా?" అని ఎమ్మెల్సీ, తెలంగాణ రాజ్యాధికార పార్టీ నాయకుడు తీన్మార్ మల్లన్న నిప్పులు చెరిగారు.తెలంగాణ రాజ్యాధికార పార్టీ వ్యవస్థాపకుడు తీన్మార్ మల్లన్న చేపట్టిన బీసీ రాజ్యాధికార పాదయాత్ర శనివారం ఆత్మకూర్ మండలం నుంచి బయలుదేరిన పాదయాత్రగా గద్వాల మండలం కొత్తపల్లి మీదుగా గద్వాల పట్టణానికి చేరుకుంది. ముందుగా గద్వాల కోటలోని ఎంఏఎల్ డి కళాశాలను సందర్శించి అక్కడ ప్రిన్సిపల్, అద్యాపక బృందాని మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం సాయంత్రం కృష్ణవేణి చౌరస్తాలో జరిగిన కార్నర్ మీటింగ్‌లో తీన్మార్ మల్లన్న మాట్లాడారు.గద్వాల గడ్డపై బహుజనుల రాజ్యాధికారం సాధించే వరకు విశ్రమించేది లేదని, ఈ రెడ్ల పాలనకు చరమగీతం పాడక తప్పదని హెచ్చరించారు. "గద్వాలలో మొత్తం 2,56,644 ఓట్లు ఉంటే, అందులో ఏలేటోళ్ల (రెడ్డి) ఓట్లు కేవలం 10,174 మాత్రమే ఉన్నాయని, మరి 1,77,781 ఓట్లు (70%) ఉన్న బీసీలు ఎందుకు పాలకులు కాలేకపోతున్నారు? నూటికి 3 శాతం కూడా లేనోళ్లు అధికారాన్ని వెలగబెడుతుంటే, 70 శాతం ఉన్న బహుజన బిడ్డల భవిష్యత్తు నాశనమైపోతోందని ఆవేదన వ్యక్తం చేశారు.

**గద్వాలలో రెడ్లు**

"స్వార్థం కోసం, పదవుల కోసం పొద్దున బిజెపి, మధ్యాహ్నం కాంగ్రెస్, రాత్రికి బిఆర్ఎస్, సమాజ్‌వాదీ పార్టీలంటూ జెండాలు మారుస్తున్నారని, 'ఇక్కడ మారేది కేవలం పార్టీల రంగులు, జెండాలు మాత్రమే అని పోటీ చేసే రాజకీయ దొంగల ముఖాలు మాత్రం మారడం లేదు'" అని ఘాటుగా విమర్శించారు.

"గత 2023 ఎన్నికల్లో 70% బీసీ ఓటర్లు ఉండి, మన బీసీ బిడ్డ సరిత పోటీ చేస్తే.. పగటి పూట ప్రత్యర్థులుగా నటించే రాజకీయ దొంగలంతా రాత్రి వేళల్లో ఒక్కటయ్యారు అని, చీకటి ఒప్పందాలు చేసుకుని బీసీ బిడ్డను కుట్రపూరితంగా ఓడించారు" అని ఆరోపించారు. ఇకపై బీసీలు చూస్తూ ఊరుకోరు. ఓటును కేవలం కాగితం ముక్కలా కాకుండా, రెడ్లు, వెలమ దొరల పెత్తనాన్ని కూల్చే ఆయుధంగా మలచాలి అని, బీసీ సమాజం ఐక్యంగా లేకపోతే మన పిల్లల భవిష్యత్తు పాడువుతుందని ఐక్యపోరాటంతోనే గద్వాలలో చారిత్రాత్మక మార్పు సాధ్యమవుతుంది" అని పిలుపునిచ్చారు.

ఎన్నికల ముందు ఇచ్చిన హామీల అ మలులో భాగంగా 42 శాతం బీసీలకు రిజర్వేషన్లు అమలు చేయకుండా హైకోర్టులో కేసులు వేయించారని, వాల్మీకి బోయలను ఎస్టీలో, ముదిరాజ్‌లను బీసీ--డీ నుంచి బీసీ-- ఏలో మారుస్తారని చెప్పిన మాటలు ఎక్కడని సీఎం రేవంత్‌రెడ్డిపై తెలంగాణ రాజ్యాధికార పార్టీ అధ్యక్షుడు తీన్మార్ మల్లన్న మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లోపే బీసీల కులగణన పేరుతో అసెంబ్లీలో దొంగ బిల్లుపెట్టి రెడ్డిలతో హైకోర్టులో కేసులు వేసి ఆపేశారని మండిపడ్డారు. 42శాతం కాంట్రాక్ట్‌లను బీసీలకు ఇస్తామని చెప్పి రెడ్లకు అప్పగించారిని ఆవేదన వ్యక్తం చేశారు. బీసీ సబ్‌ప్లాన్ ఏర్పాటు చేసి ఏడాదికి రూ.20వేల కోట్లు కేటాయిస్తామని.. ఇంతవరకు రూ.2వేల కోట్లు ఖర్చు చేయలేదన్నారు. ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లను అమలు చేసి రెడ్లకు మేలు కలిగించారన్నారు. అసెంబ్లీలో బిల్లు పెడితే రిజర్వేషన్ల విషయంలో ప్రతిపక్ష నాయకులు రావడంలేదని సాకులు చెబుతున్నారన్నారు. అసెంబ్లీ దగ్గర షర్టులిప్పి వెలమ రాజ్యం రావాలని ఓవైపు బీఆర్ఎస్ నాయకుల ధర్నాలు.. మరోవైపు 2034 వరకు నేనే సీఎం అంటూ రేవంత్‌రెడ్డితో ప్రగల్భాలు కలపడం, ఇక బీసీలకు రాజ్యాధికారం అక్కర్లేదా అంటూ మండిపడ్డారు. 1952నుంచి ఇప్పటి వరకు గద్వాలలో ఒక్కసారి గట్టు భీముడు ఎమ్మెల్యే అయ్యాడని ఆ తర్వాత రెడ్లపాలన సాగిందన్నారు. గద్వాలలో ఇదే చివరి ఎమ్మెల్యే అని 2028లో బీసీలదే రాజ్యమన్నారు.

## 22ఎ సమస్యల పరిష్కారంపై
# నిరంతరం మానిటరింగ్

**మొదటి పేజీ తరువాయి...**

ప్రభుత్వం గుర్తించిందని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి చెప్పారు. ఆయా దరఖాస్తులను రెవెన్యూ రికార్డులు, భూమి హక్కులు, క్షేత్రస్థాయి పరిస్థితులను సమగ్రంగా పరిశీలించి నిబంధనల ప్రకారం నాలా రుసుము, ఇతర ప్రభుత్వ రుసుములను వసూలు చేసి, రిజిస్ట్రేషన్ ప్రక్రియను పూర్తి చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్లకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినట్టు వెల్లడించారు. ప్రజలు తమ భూముల రిజిస్ట్రేషన్ల కోసం కార్యాలయాల చుట్టూ తిరగకుండా పారదర్శకంగా, కాలపరిమితిలో ప్రక్రియ పూర్తి చేయాలని అర్హత ఉన్న దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించి, ప్రభుత్వానికి అమలు పురోగతిపై నివేదిక సమర్పించాలని కలెక్టర్లను ఆదేశించినట్లు తెలిపారు. ఏళ్ల తరబడి తమ సొంత ప్లాట్లను విక్రయించుకోలేక, రుణాలు పొందలేక ఇబ్బందులు పడుతున్న సామాన్య, మధ్యతరగతి కుటుంబాలకు ఈ నిర్ణయం వల్ల ఉపశమనం లభిస్తుందని మంత్రి స్పష్టం చేశారు. శనివారం రెవెన్యూ అధికారులతో జరిగిన సమీక్షా సమావేశంలో మంత్రి మాట్లాడుతూ 22ఎ సమస్యల పరిష్కారం కోసం ఇటీవల జారీ చేసిన ఉత్తర్వులు క్షేత్రస్థాయిలో పకడ్బందీగా అమలయ్యే విధంగా నిరంతరం మానిటరింగ్ చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రజాకోణంలో ప్రభుత్వం తీసుకున్న ప్రతి నిర్ణయాన్ని అమలు చేయాల్సిన కనీస బాధ్యత అధికారులపై ఉందని ఆ బాధ్యతను అధికారులు సరైన విధంగా నిర్వర్తిస్తే సమస్యలు త్వరితగతిన పరిష్కారమవుతాయని అన్నారు. ప్రజల ఆలోచనలు, ఆకాంక్షలకు అనుగుణంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచనల మేరకు ప్రజా ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలను అధికారులు చిత్తశుద్ధితో బాధ్యతాయుతంగా అమలు చేయాలని ఆదేశించారు. గత నెల 16వ తేదీన శాసనసభ వేదికగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 22-ఎ సమస్యల పరిష్కారానికి ఇచ్చిన హామీలకు అనుగుణంగా సహచర మంత్రులతో చర్చించి 22ఎ తో ముడిపడి ఉన్న 10 నుంచి 12 సమస్యలను ఫాస్ట్‌ట్రాక విధానంలో పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. శాసనసభ లో ముఖ్యమంత్రి హామీ ఇచ్చిన 24 గంటల్లోనే 22-ఎ సమస్యల పరిష్కారానికి ఉన్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేశాం. ఆ తర్వాత జి.ఓ 118, జి.ఓ 76లకు అనుగుణంగా స్పష్టమైన మెవటరీలను జారీ చేశాం. 22-ఎ జాబితాలో ఉన్నప్పటికీ జిహెచ్ఎంసీ, హెచ్ఎండిఎ, డిటిసిపి, మున్సిపల్ అనుమతులు కలిగిన ఇళ్లు, ప్లాట్లు, ఫ్లాట్ల రిజిస్ట్రేషన్లకు అనుమతి ఇస్తూ ఇప్పటికే ఉత్తర్వులు ఇచ్చాం. దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న అర్బన్ ల్యాండ్ సీలింగ్ దరఖాస్తుల పరిష్కారానికి స్పష్టమైన ఉత్తర్వులు జారీ చేశాం. ఆ క్రమంలోనే తాజాగా నాలా ప్రక్రియ పూర్తికాని పట్టా భూముల సమస్యకు పరిష్కారం చూపుతూ మెవటరీ జారీ చేశామని వెల్లడించారు.

## పిల్లల ఆన్‌లైన్ భద్రతకు
# ప్రత్యేక ఫ్రేమ్‌వర్క్

**మొదటి పేజీ తరువాయి...**

జరిపి ఈ ఫ్రేమ్‌వర్క్‌ను రూపొందించాలని సూచించారు. మహిళలు, పిల్లల సంరక్షణే తమ ప్రభుత్వ ప్రథమ ప్రాధాన్యత అని ఆయన స్పష్టం చేశారు. ఈ ఫ్రేమ్‌వర్క్ ద్వారా న్యాయ సేవలను రాష్ట్రంలోని ప్రతీ గ్రామానికి విస్తరించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా తల్లిదండ్రులకు సీఎం కీలక సూచనలు చేశారు. పిల్లల ఆన్‌లైన్ కార్యకలాపాలను గమనించేటప్పుడు తీర్పులిచ్చేలా కాకుండా ఆసక్తిగా, స్నేహపూర్వకంగా వ్యవహరించాలని అన్నారు. "క్యూరియస్‌గా ఉండండి, జడ్జ్‌మెంటల్‌గా కాదు" అని ఆయన హితవు పలికారు. సైబర్ క్రైమ్ ఫిర్యాదుల కోసం 1930, చైల్డ్ హెల్ప్‌లైన్ కోసం 1098 నంబర్లను ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలని కోరారు. రాష్ట్రంలో ఇప్పటికే భరోసా సెంటర్లు, దేశంలోనే మొదటి చైల్డ్ ఫ్రెండ్లీ కోర్టు, సైబర్‌హర్ యాప్ వంటివి సమర్థంగా పనిచేస్తున్నాయని సీఎం గుర్తుచేశారు.

# ప్రభుత్వ రవాణా మరింత సులభతరం

**మొదటి పేజీ తరువాయి...**

డే పాస్‌తో మంత్రులతో కలిసి ఆయన ఆర్టీసీ బస్సులో బేగంపేట మెట్రో స్టేషన్‌కు చేరుకున్నారు. అక్కడి నుంచి జూబ్లీహిల్స్ చెక్ పోస్టు వరకు మెట్రో రైలులో ప్రయాణించారు. ఈ సందర్భంగా తనతో పాటు ప్రయాణించిన మంత్రులకు, భట్టి విక్రమార్క కాంబో పాస్ కొనుగోలు చేశారు. హైదరాబాద్ నగరంలో ట్రాఫిక్ రద్దీని నియంత్రించడం, ప్రజా రవాణా వైపు ప్రయాణికులను ఆకర్షితులను చేయడం కోసం ఈ పాస్ తీసుకొచ్చినట్లు మంత్రి పొన్నం ప్రభాకర్ చెప్పారు. ప్రస్తుతం వీటిని ప్రయోగాత్మకంగా అమలు చేస్తున్నామని వెల్లడించారు. ప్రజలపై ఆర్థిక భారం పడకుండా చూస్తామని తెలిపారు. కాంబో పాస్‌పై ప్రయాణించిన మంత్రుల్లో వివేక్, అజారుద్దీన్ తదితరులు ఉన్నారు.



# రుసుముల దోపిడి నిబంధనలు గాలికి

**ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 3 (ప్రభాత ఉదయం):**

ప్రైవేటు పాఠశాల యాజమాన్యాల రుసుముల వసూళ్లపై నియంత్రణ లేకుండా పోయింది ముక్కు పిండి తల్లిదండ్రుల నుంచి ఫీజులు వసూలు చేస్తున్న యాజమాన్యాలు వాటికి సంబంధించిన లెక్కలు చూపడంలో అడ్డదారులు వెతుకుతున్నాయి వార్షిక పాలన నివేదిక ఆదాయం ఆడిట్ నివేదికలు రుసుముల వివరాలు సమర్పించాలని రాష్ట్ర విద్యాశాఖ ఆదేశించిన మెజార్టీ బడుల యాజమాన్యాలు ఈ విషయాన్ని పెడచేవిన పెడుతున్నాయి.

**ఆదేశించిన అంత గోప్పమే**

ఏటా పాఠశాలలో యాజమాన్యాలు విద్యార్థుల నుంచి వసూలు చేసే రుసుముల ద్వారా పొందిన ఆదాయం నిర్వహణ ఖర్చులు సిబ్బంది జీతాలు తదితర అంశాలు సంబంధించిన వివరాలను ఆడిట్ నివేదికలు పొందుపరిచి వాటిని విద్యాశాఖ పోర్టల్ లో నమోదు చేయాలి. 2023-24 2024-25 2025-26 విద్యా సంవత్సరాల వార్షిక పరిపాలన నివేదికలు ఆడిట్ నివేదికలు ఆన్లైన్లో సమర్పించాలని గత నెలలో విద్యాశాఖ ఆదేశాలు జారీ చేసింది.రెండుసార్లు వెయిటింగ్ నమోదు గడువు ముగిసిన స్పందించిన బదులు పదుల సంఖ్యలోనూ ఉండడం గమనర్హం

**రుసుముల దోపిడి నిబంధనలు గాలికి**

జిల్లాలో ప్రవేట్ పాఠశాలలో ఏ తరగతికి ఎంత రుసుము వసూలు చేయాలన్న విషయంలో నోటీసు బోర్డులతో అధికార వెబ్సైట్ యాజమాన్యాలు ప్రదర్శించే నిబంధన ఉంది జిల్లాలో ఈ నిబంధన అమలైంది లేదు. అధికారులు ఎక్కడ పర్యవేక్షించిన దాఖలాలు కనిపించడం లేదు. బాహటంగానే వివరాలను ప్రదర్శిస్తే రుసుముల దోపిడీ ఎక్కడ బయటపడతాయని భయంతో వాటిని ప్రదర్శించడం లేదు విద్యాశాఖ పోర్టల్ లో నమోదు చేయడం లేదు. జిల్లాలు తక్కువ సంఖ్యలు ప్రైవేట్ పాఠశాలలు ఆడిట్ రుసుముల వివరాలు అప్లోడ్ చేశాయి. అందులో పేర్కొన్న రుసుం వివరాలు క్షేత్రస్థాయిలో వసూలు చేస్తున్న రుసుములకు భిన్నంగా ఉన్నాయి.

**అధికారులు స్పందిస్తేనే**

జిల్లా విద్యాశాఖ ప్రైవేట్ పాఠశాల పర్యవేక్షించడంపై దృష్టి సారించకపోవడం వాటి కలిసి వస్తుంది. సంబంధిత అధికారులు స్పందించిన వివరాలను నమోదు చేయని పాఠశాలలకు చర్యలకు ఉపక్రమిస్తే ఈ ప్రక్రియ విజయవంతమైన అవకాశం ఉందని విద్యార్థి సంఘాల నాయకులు పేర్కొన్నారు



# ప్రజల జేబుకు చిల్లు విక్రయదారుల జేబులు ఫుల్

**ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 3 (ప్రభాత ఉదయం):**

ఉమ్మడి జిల్లా పరిధిలో స్టాంప్ పేపర్ విక్రయదారులు స్టాంప్ పేపర్ వివిధ ఆస్తి, ఇతర ఒప్పందాలకు, ఇద్దరి మధ్య వ్యాపార లావాదేవీలకు వాడుతుంటారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ప్రతి స్టాంప్ పేపర్ పై ఎంత ధర ఉంటే అంతే తీసుకోవాలి. ఇందులో నుంచి విక్రయించే వారికి ప్రభుత్వం ఐదు శాతం డబ్బు ఇస్తుంది. అయితే ప్రభుత్వం నిర్ణయించిన ధర కంటే అధికంగా డబ్బులు డిమాండ్ చేసి ప్రజల జేబులోకి చిల్లులు పెడుతున్నారు. ఇదేమిటి అని అడిగిన వారికి ఇది ఇంతే ఇష్టం ఉంటే తీసుకోండి లేదంటే లేదు అని చెబుతున్నారని విక్రయిదారులు ఆరోపిస్తున్నారు. విషయం తెలుసుకున్న మా ప్రతినిధి స్టాంపు వెండర్ సంప్రదించగా ప్రజలు ఆరోపించిన ఆరోపణలు మా ప్రతినిధికి ఎదురు కావడం విశేషం 20 రూపాయల స్టాంప్ పేపర్ కి 30 రూపాయలు, 50 రూపాయల స్టాంప్ పేపర్ కి 70 రూపాయలు, 100 రూపాయల స్టాంప్ పేపర్ కి 130 రూపాయలు తీసుకుంటున్నారు. వీటిని అమ్మడానికి రిజిస్ట్రేషన్ శాఖ ప్రత్యేక చర్యలు తీసుకుంది. కేవలం అనుమతి ఉన్న వారికి మాత్రమే స్టాంప్ పేపర్ విక్రయిస్తుంది. అయినా వారిపై సరైన పర్యవేక్షణ లేకపోవడంతో పేపర్ విక్రయదారులు అందిన కాడికి దండుకుంటున్నారు.ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 14 రిజిస్ట్రేషన్ కార్యాలయాలు ఉన్నాయి కార్యాల పరిసర ప్రాంతాల్లో 250 మంది స్టాంపు వైపర్ విక్రయదారులు ఉన్నారు వీరు ప్రతిరోజు సగటు ఒక్కరు 20 వరకు విక్రయిస్తారు ఇలా ఒక్కరి 20 అంటే మొత్తం 258 మంది విక్రయిస్తే ప్రతిరోజు 5160 స్టాంప్ పేపర్లు అమ్ముడుపోతాయి ఇందులో చాలామంది అధికంగా దండుకుంటున్నారు

**రూపాయి 40 వరకు అధికంగా**

అన్ని రకాల స్టాంప్ పేపర్లపై ఉన్న దానికంటే 30 రూపాయల నుంచి పరిస్థితిని బట్టి 40 రూపాయల వరకు అదనంగా తీసుకుంటున్నారు. ఈ లెక్క సగటున స్టాంప్ పేపర్ పై 30 రూపాయల అదనంగా తీసుకుంటున్నారని అనుకుంటున్నా ప్రతిరోజు 1,54,800 అవుతుంది. స్టాంప్ పేపర్ విక్రయించడం ద్వారా ప్రభుత్వానికి వస్తున్న మొత్తం కంటే వీరి అవినీతి అధికంగా ఉంది నెలకు సెలవు రోజును తీసివేయగా రూపాయలు 38 లక్షల 70 వేల వరకు అవుతుంది. ఏటా రూపాయలు 4.64 కోట్లకు పైగా అమాయక ప్రజలపై భారం పడుతుంది. ఇకనైనా అధికారులు పర్యవేక్షించి ఆకస్మిక తనిఖీలు చేపట్టి అధిక ధరలు విక్రయించిన వారిపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుకుంటున్నారు.

# వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేస్తానో లేదో తెలియదు

**మొదటి పేజీ తరువాయి...**

శాసనసభాపక్షనేత. చాంద్రాయణగుట్ట అసెంబ్లీ నియోజకవర్గం నుంచి ఆయన వరుసగా శాసనసభ్యుడిగా ఎన్నికవుతున్నారు. 1999లో చాంద్రాయణగుట్ట నుంచి తొలిసారి శాసనసభకు ఎన్నికైన ఆయన 2004, 2009,2014, 2018, 2023 ఎన్నికల్లో విజయం సాధించారు. సుదీర్ఘకాలం పాటు రాజకీయాల్లో కొనసాగిన ఆయన తాజాగా చేసిన వ్యాఖ్యలు రాజకీయాల్లో ప్రాధాన్యం సంతరించుకున్నాయి.

# వన్యప్రాణులు ప్రకృతికి వరం

**నెహ్రూ పార్కు క్యూరేటర్ జె.వసంత**

**వన్యప్రాణి వారోత్సవాల్లో భాగంగా సందర్శకులతో కలసి మొక్కలు నాటిన అధికారులు**

**ఖడ్గమృగం ఎన్‌క్లోజర్ వద్ద సందడి చేసిన జంతుప్రేమికులు.**

**టాక్ షోతో ఆకట్టుకున్న సీనియర్ యానిమల్ కీపర్ దేవేందర్**





**రాజేంద్రనగర్, అక్టోబర్ 3 (ప్రభాత ఉదయం)**

ప్రకృతిలో వన్యప్రాణుల ప్రాముఖ్యత అద్భుతమైనదని నెహ్రూ జూలాజికల్ పార్కు క్యూరేటర్ జె. వసంత అన్నారు. పర్యావరణ సమతుల్యత అడవుల సంరక్షణతో సాధ్యమవుతుందని, ఆ అడవులు సురక్షితంగా ఉండాలంటే వన్యప్రాణులు, మృగాలు, పక్షుల ఉనికి కాపాడాలని పిలుపునిచ్చారు. ఎవరూ చెప్పినా, చెప్పకపోయిన ప్రతి వన్యప్రాణి తనవంతు పాత్రను అనునిత్యం పోషిస్తుందని చెప్పారు. శనివారం వన్యప్రాణి వారోత్సవాలలో భాగంగా జూ ఆవరణలో సిబ్బంది, సందర్శకులతో కలసి ఆమె విలువైన, భారీ వృక్షజాతి మొక్కలను నాటే కార్యక్రమాన్ని ప్రారంభించారు. తనవంతుగా క్యూరేటర్ జె. వసంత ఎర్ర చందనం మొక్క నాటగా, డిప్యూటీ క్యూరేటర్ జె. మురళీధర్ తన్ని మొక్క నాటారు. అనంతరం జూలోని మొసళ్ల కొలను ప్రాంతంలో మహిళా బృంధాలతో కలసి రేగిస మొక్కలు నాటారు. ఈసందర్భంగా క్యూరేటర్ జె. వసంత ఐఎఫ్ఎస్ మాట్లాడుతూ నాటిన ప్రతి మొక్క వృక్షంగా ఎదిగితే జూ ఆవరణలో ప్రకృతిరమణీయత మరింత పెరుగుతుందన్నారు. ఎర్రచందం ప్రపంచ ప్రఖ్యాతి పొందిందని, శేషాచలం అడవులను పుట్టినిల్లుగా ఆ మొక్క జాతి తన సంమ్రాజ ఉనికి చాటుతుందని గుర్తు చేశారు. వివిధ ఔషదగుణాలు, సుంగంధ పరిమళాలను ఎర్రచందనం ద్వారా లభిస్తాయని చెప్పారు. మహానగరం అభివృద్ధిలో శరవేగంగా దూసుకుపోతుందని, అందుకు అనుగుణంగా పచ్చనం పెంపొందించడం అవసరమన్నారు. అందుకోసం అటవీశాఖ, వన్యప్రాణి విభాగాలు వివిధ కోణాలలో కృషి చేస్తున్నాయని తెలిపారు. ప్రజలు ప్రకృతి ప్రేమికులుగానే కాకుండా సంరక్షణకులుగా మారాలని పిలుపునిచ్చారు. వన్యప్రాణి సంరక్షణ తోపాటు ప్రకృతిలో వాటి ప్రాముఖ్యత గురించి సందర్శకులకు అవగాహన కల్పించేందుకు ప్రతి సంవత్సరం అక్టోబర్ 2 నుండి 8 వరకు వన్యప్రాణి వారోత్సవాలు నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. సందర్శకులలో పర్యావరణ పరిరక్షణ విజ్ఞానం పెంచేందుకు ప్రత్యేక కార్యక్రమాల ద్వారా చైతన్యం చేస్తున్నట్లు ఆమె వివరించారు. అనంతరం ఖడ్గమృగం ఎన్‌క్లోజర్ వద్ద వాటి సంరక్షణకు తీసుకుంటున్న చర్యలను సీనియర్ యానిమల్ కీపర్ దేవేందర్ తనదైశైలిలో సందర్శకులు టాక్ షో ద్వారా తెలిపారు. ఖడ్గమృగం యొక్క ప్రవర్తన, ఆయుర్దాయం తోపాటు జూలో వాటి ఆహారపు అలవాట్ల గురించి క్లుప్తంగా సందర్శకులకు వివరించారు. కార్యక్రమంలో పాల్గొన్న సుమారు 1200 మంది సందర్శకులు ఖడ్గమృగం గురించి తెలుసుకుని సంతోషం వ్యక్తం చేశారు. అలాగే సోషల్ మీడియా ద్వారా కూడా యానిమల్ కీపర్ వివరిస్తూన్న తీరును పోస్ట్ చేశారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ డైరెక్టర్ (వెటర్నరీ) డాక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి, వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ డా. మోహన్ రెడ్డి, సిసిఎంబి లాకోన్స్ శాస్త్రవేత్త డా. సాంబశివ రావు, అసిస్టెంట్ క్యూరేటర్ బి. లక్ష్మణ్, డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ హేమ, ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ కె. వెంకట్ రావు, పిఆర్‌వో హెచ్.ఎం. హనీఫుల్లా, జూ ఎజ్యూకేషన్ ఆఫీసర్ సిహెచ్. దీపక్ తరుణ్, గార్డెన్ సూపర్‌వైజర్ భిక్షపతి పాల్గొన్నారు.



## రాజేంద్రనగర్ నియోజవర్గం బీజేపీ ధార్మిక విభాగం సమన్వయకర్తగా కలిశెట్టి రాజు స్వామి

**రాజేంద్రనగర్, అక్టోబర్ 3 (ప్రభాత ఉదయం)**

భారతీయ జనతాపార్టీ ధార్మిక విభాగం (ఎడోమెంట్ సెల్) రాజేంద్రనగర్ నియోజకవర్గం సమన్వయకర్తగా బాబుల్‌రెడ్డినగర్‌కు చెందిన ఆ పార్టీ సీనియర్ నాయకుడు , అధ్యాత్మికవేత్త కలిశెట్టి రాజు స్వామి నియమితులయ్యారు. ఈ మేరకు శనివారం ఆయనను రాజేంద్రనగర్ నియోజవర్గం ఎండోమెంట్ సెల్ కో-ఆర్డినేటర్‌గా నియమిస్తూ బిజెపి ధార్మిక విభాగం రాష్ట్ర కన్వీనర్ అన్నావఝుల సూర్య ప్రకాష్ రాష్ట్ర కో-కన్వీనర్ నిరంజన్ దేశాయ్, సెల్ స్టేట్ జాయింట్ కన్వీనర్ దేవి ప్రసాద్, రంగారెడ్డి జిల్లా రూరల్ ఆ విభాగం కన్వీనర్ అయిల నర్సింగ్ రావు గౌడ్ లతో కలసి నియామకపత్రాన్ని అందజేశారు. ఈసందర్భంగా నియోజవకర్గం ధార్మిక విభాగం సమన్వయ కర్తగా నియమితులైన కలిశెట్టి రాజు పార్టీ సిద్ధాంతలకు కట్టుబడిపని చేస్తున్న తనను గుర్తించి కో-ఆర్డినేటర్‌గా నియమించడం సంతోషకరంగా ఉందన్నారు. పార్టీ అధిష్టానం, వివిధ విభాగాల సీనియర్ నాయకులు, కార్యకర్తల సమన్వయంతో ధార్మిక కార్యక్రమాల ద్వారా తనవంతు బాధ్యతలను పూర్తిస్థాయిలో నిర్వహించడానికి కృషిచేస్తానని చెప్పారు. సనాతన ధర్మ పరిరక్షణకు కట్టుబడి పని చేస్తానన్నారు. సనాతనధర్మ రక్షణతోనే ప్రజలకు శాంతియువత జీవనం సాధ్యమని, ఆదిశగా కార్యోముకుడినై ముందుకు కదులుతానని వెల్లడించారు. తన పై నమ్మకంతో ఎండోమెంట్ సెల్ కో-ఆర్డినేటర్‌గా నియమించిన రాష్ట్ర, జిల్లా ధార్మిక విభాగాలతో ఆపాటు పార్టీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

## పట్టభద్రులు ఓటరు నమోదు చేసుకోవాలి

**బుద్వేల్, అక్టోబరు 3 (ప్రభాత ఉదయం)**



పి కార్తీక్ రెడ్డి

2023 నవంబరు ఒకటవ తేదీ లోపు డిగ్రీ పూర్తి చేసిన వారు పట్టభద్రులుగా తమ పేరును ఓటరుగా నమోదు చేసుకోవాలని బీఆర్ఎస్ రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జి వి కార్తీక్ రెడ్డి కోరారు. నవంబరు 6వ తేదీ లోగా డిగ్రీ పూర్తి చేసిన ప్రతి ఒక్కరు తమ పేర్లను నమోదు చేసుకునే అవకాశం ఉందన్నారు. అందుకోసం అధార్ కార్డు, 10వ తరగతి ఉత్తీర్ణులైన మార్కుల జాబితా, డిగ్రీ మెమో, ఓటరు ఐడీ కార్డు జిరాక్స్, పాస్పోర్ట్ సైజు ఫోటో, ఫోన్ నెంబరు అవసరం ఉంటుందన్నారు. గతంలో ఓటు ఉన్న వారు కూడా ఫాఠం-18 ద్వారా కొత్తగా దరఖాస్తు చేసుకోవాలన్నారు.



## జాతీయ స్థాయి వ్యాసరచన పోటీల్లో ద్వితీయ బహుమతి

**ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 3 (ప్రభాత ఉదయం):**

అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి పాఠశాలకు చెందినటువంటి విద్యార్థినికి జాతీయస్థాయి వ్యాసరచన పోటీలలో ద్వితీయ బహుమతి రావడం పట్ల ఏర్పాటు చేసినటువంటి అభినందన సభకు ముఖ్య అతిథిగా హాజరై ఈ సందర్భంగా మాట్లాడుతూ ఫిజిక్స్ తో అద్భుతాలు సృష్టించవచ్చని ,దీని ద్వారా వివిధ స్థాయిలలో నిర్వహింపబడేటువంటి ప్రదర్శనలో ,పోటీ పరీక్షలకు సన్నద్ధం కావచ్చని ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ ఫిజిక్స్ టీచర్స్ ఐఏపీటీ జాతీయ స్థాయిలో ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన 'నేషనల్ కాంపిటీషన్ ఆన్ ఎస్సే రైటింగ్ ఇన్ ఫిజిక్స్' (ఎన్ సి ఈ డబ్ల్యుపి ) పోటీల్లో స్థానిక కొత్తపల్లి లోని అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలకు చెందిన ఆంఢ్రియ మదన్ జోస్, 8వ తరగతి, జాతీయ స్థాయిలో ద్వితీయ (2వ) బహుమతి సాధించి అద్భుత ప్రతిభ కనబరిచిందని మాట్లాడారు. ఈ కఠినమైన పోటీలో విద్యార్థుల విభాగంలో ఆంఢ్రియ అద్భుతమైన ప్రదర్శనతో జాతీయ స్థాయిలో రెండో స్థానం తోరన్నరప్‌గా నిలిచినదని, ఉత్కంఠభరితంగా జరిగిన పోటీలలో రెండో స్థానాన్ని గెలుచుకోవడం చాలా గొప్ప విషయమని స్ఫూర్తి దాయకమని వారు చెప్పారు. కాగా ఈ పోటీకి సంబంధించిన నగదు బహుమతి మరియు ప్రశంసా పత్రాన్ని అక్టోబర్ 2 నుండి 6వ తేదీ వరకు న్యూఢిల్లీలో జరగుతున్న ఐఏపీటీ జాతీయ మహాసభల ఐ ఎ పి టీ వేదికగా విజేతకు అందజేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. విజేతకు పుష్పగుచ్ఛాన్ని అందజేసి భవిష్యత్తులో మరిన్ని అద్భుతమైన విజయాలను నమోదు చేయాలని శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు ,విద్యార్థులు పాల్గొన్నారు



అంగన్వాడీ టీచర్లను సన్మానిస్తున్న తోకల శ్రీనివాస్ రెడ్డి, అన్నపురెడ్డి స్వర్ణలత భీమార్జున్ రెడ్డి లు

## సేవా రంగంలో పనిచేస్తున్న వారికి సన్మాణం

**బుద్వేల్, అక్టోబరు 3 (ప్రభాత ఉదయం)**

గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు, చిన్నారులకు తోడుగా ఉం టు వారి ఆరోగ్య పరిస్థితులపై ఎప్పటికప్పుడు ఆరా తీస్తు సేవలందిస్తున్న అంగన్వాడీ టీచర్లు అభినం దనీయులని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తోకల శ్రీనివాస్ రెడ్డి, బీజేపీ మహిళా మోర్చా రాష్ట్ర కార్యదర్శి అన్నపురెడ్డి స్వర్ణలతారెడ్డిలు అన్నారు. భారత ప్రధాని నరేంద్రమోడి 25 సంవత్సరాల సువరి పాలన సందర్భంగా దేశ వ్యాప్తంగా సెప్టెంబరు 17 నుంచి అక్టోబరు 17 వరకు చేపడుతున్న సేవా సం కల్ప్ అభియాన్ కార్యక్రమంలో బాగంగా లక్ష్మీగూడ, బాబుల్డి నగర్ అంగన్వాడీ కేంద్రాలలో టీచర్లుగా పనిచేస్తున్న వారిని బీజేపీ ఆధ్వర్యంలో సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు పెద్ద సం ఖ్యలో పాల్గొన్నారు.

## జాతీయ వ్యవసాయ గ్రంధ పాలకుల అసోసియేషన్ కార్యదర్శిగా వ్యవసాయ వర్శిటీ లైబ్రేరియన్ డాక్టర్ ఎన్ పి రవి కుమార్

**బుద్వేల్, అక్టోబరు 3 (ప్రభాత ఉదయం)**



అసోసియేషన్ ఆఫ్ అగ్రికల్చరల్ లైబ్రేరియన్స్ అండ్ డాక్యుమెంటలిస్ట్స్ ఆఫ్ ఇండియా (అల్లాడి) 2026-28 కాలానికి నూతన కార్యవర్గం ఎన్నికైంది. ఈ ఎన్నికలలో సెక్రటరీ గా ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం గ్రంధపాలకుడు డాక్టర్ ఎన్ పి రవి కుమార్ ఏకగ్రీవంగా ఎన్నికైనారు. గతంలో 2019-21 సంవత్సరానికి డాక్టర్ రవి కుమార్ కోశాధికారిగా సేవలందించారు.

## ఇల్లరికం వచ్చి.. ఇల్లాలిని కడతేర్చిన భర్త

**జోగుళాంబ గద్వాల జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 03(ప్రభాత ఉదయం):**



ఇల్లరికం వచ్చిన భర్త.... ఇంటి ఇల్లాలిని కడతేర్చిన ఘటన శనివారం ధరూర్ మండలం ఓబులోంపల్లి గ్రామంలో చోటు చేసుకుంది. ధరూర్ మండలం ఓబులోంపల్లి గ్రామామికి చెందిన అనంతమ్మ నర్సింహులు దంపతుల కుమార్తె జమ్ములమ్మను(35) గట్టు మండలం ఆలూరు గ్రామానికి చెందిన గోపితో వివాహం జరిగింది. 17 ఏండ్ల క్రితం గోపిని ఇల్లరికం తెచ్చుకున్నారు. అయితే గత కొంతకాలంగా గోపి తన భార్యపై అనుమానం పెంచుకున్నాడు. ఈ క్రమంలో శనివారం ఉదయం ఇంట్లో ఎవరు లేని సమయంలో గోపి తన భార్య జములమ్మ (35)పై రోకలి బండతో దాడి చేయడంతో ఆమె సంఘటన స్థలంలో మృతి చెందింది. ఘటన అనంతరం గోపి పరారైనట్లు సమాచారం. గట్టు మండలం ఆలూరు గ్రామానికి చెందిన గోపి సుమారు 17 ఏళ్ల క్రితం ఓబులోనిపల్లికి ఇల్లరికం వచ్చి జములమ్మను వివాహం చేసుకున్నట్లు గ్రామస్తులు తెలిపారు. ఈ దంపతులకు ఒక కుమారుడు, ఒక కుమార్తె ఉన్నారు. కొంతకాలంగా భార్యపై అనుమానంతో గోపి తరచూ జములమ్మతో గొడవపడేవాడని, గత రెండేళ్లుగా వీరి మధ్య వివాదాలు కొనసాగుతున్నాయని గ్రామస్తులు పేర్కొన్నారు. విషయం తెలుసుకున్న ధరూర్ ఎస్ఐ నందీకర్ ఘటన స్థలానికి చేరుకుని పరిశీలించారు. మృతదేహాని పోస్టుమార్టం నిమిత్తం గద్వాల జిల్లా ఆసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## నేడు మాజీ మంత్రి పి ఇంద్రారెడ్డి జయంతి

**బుద్వేల్, అక్టోబరు 3 (ప్రభాత ఉదయం) :**



మాజీ మంత్రి స్వర్గీయ పి ఇంద్రారెడ్డి

తెలంగాణ ఉద్యమ నాయకులు, మాజీ మంత్రి స్వర్గీయ పి ఇంద్రారెడ్డి జయంతి సందర్భంగా ఈ నెల 4వ తేదీన పీడీపీ చౌరస్తా లో ఉదయం 10:30 గంటలకు జయంతి సభ ను ఏర్పాటు చేయనున్నట్లు బీఆర్ఎస్ నాయకులు కొలన్ సుభాష్ రెడ్డి ఓ ప్రకటన లో తెలిపారు. ఈ కార్యక్రమానికి ఇంద్రారెడ్డి తనయులు, బీ ఆర్ ఎస్ రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జీ పి కార్తీక్ రెడ్డి హాజరవుతారన్నారు. బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ఇంద్రారెడ్డి అభిమానులు ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున తరలిరావాలన్నారు.

## రెడ్ క్రాస్ ఎన్నికలు తదుపరి ఉత్తర్వుల వరకు వాయిదా

**జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ)చంద్రా రెడ్డి**

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 3 (ప్రభాత ఉదయం)**

రంగారెడ్డి జిల్లా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా శాఖ మేనేజింగ్ కమిటీ ఎన్నికలు తదుపరి ఉత్తర్వులు వెలువడే వరకు వాయిదా వేసినట్లు జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) చంద్రా రెడ్డి తెలిపారు. జిల్లా కలెక్టర్ , జిల్లా మేజిస్ట్రేట్ జారీ చేసిన లేఖ నం. ఎ2/741/2026, తేదీ: 03-10-2026 లోని ఆదేశాల మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన పేర్కొన్నారు. రెడ్ క్రాస్ జిల్లా శాఖ మేనేజింగ్ కమిటీ ఎన్నికలకు సంబంధించి ఆదివారం (4 తేదీన) నిర్వహించాల్సిన ఎన్నికల ప్రక్రియను వాయిదా వేసినట్లు ఆయన పేర్కొన్నారు. తదుపరి ఉత్తర్వులు వెలువడే వరకు ఎన్నికల ప్రక్రియను నిలిపివేస్తున్నట్లు, తదుపరి ఎన్నికల షెడ్యూల్‌ను సంబంధిత ఆదేశాల అనంతరం ప్రకటిస్తామని తెలిపారు.

# పేదింటి పెద్ద బాపు కేసీఆర్..

**నిరుపేద ఆడ పిల్లల పెళ్లిళ్లకు కొండంత అండ కళ్యాణ లక్ష్మి..**

**నేటితో కల్యాణ లక్ష్మీ పథకానికి 12 ఏళ్లు..**

**పటాన్ చెరు లో తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ చిత్ర పటానికి పాలాభిషేకం.**

**తులం బంగారం హామీని తుంగలో తొక్కారు.**

**కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ పథకాలను నిలిపి వేసేందుకు కుట్ర పటాన్ చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ఆరోపణలు**

**పటాన్ చెరు, అక్టోబర్ 3( ప్రభాత ఉదయం)**





తెలంగాణ ఆడబిడ్డలకు కల్యాణ లక్ష్మీ పథకాన్ని అందించి, పెద్ద కొడుకులా, మేనమామలా అండగా నిలిచిన తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్‌కు ప్రజలు ఎప్పటికీ రుణపడి ఉంటారని పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. కల్యాణ లక్ష్మీ పథకం ప్రారంభమై 12 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో శనివారం ఉదయం పటాన్చెరువు డివిజన్ పరిధిలోని రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ.. దేశంలోనే మొట్ట మొదటి సారిగా కళ్యాణ లక్ష్మి పథకాన్ని ప్రవేశపెట్టి..పేద కుటుంబాల ఆడబిడ్డల వివాహాలకు ఆర్థిక భరోసా కల్పించిన మహోన్నత నాయకుడు కెసిఆర్ అని అన్నారు. 2014 నుండి 2023 వరకు లక్షల మంది నిరుపేద ఆడపిల్లల వివాహాలకు కళ్యాణ లక్ష్మి పథకం వరప్రదాయిని గా నిలిచిందన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మూడు సంవత్సరాలు పూర్తయినా.. ఎన్నికల సమయంలో హామీ ఇచ్చిన విధంగా కల్యాణ లక్ష్మీకి అదనంగా తులం బంగారం అందించలేదని విమర్శించారు. ఎన్నికల మేనిఫెస్టోలో తులం బంగారం ఇస్తామని హామీ ఇచ్చి, ఇప్పుడు కోర్టు కేసులను సాకుగా చూపుతూ తప్పించుకోవడం సరికాదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే స్పందించి తెలంగాణ ఆడబిడ్డలకు క్షమాపణ చెప్పాలని, కల్యాణ లక్ష్మీ పథకం కింద అందించే ఆర్థిక సహాయానికి అదనంగా హామీ ఇచ్చిన తులం బంగారాన్ని కూడా అందించాలని డిమాండ్ చేశారు. తప్పుడు హామీలు, వాగ్దానాలతో అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాల్సిన బాధ్యత ఉందన్నారు. ప్రభుత్వాన్ని నిద్రలేపి, ఎన్నికల హామీలను గుర్తు చేసేందుకే కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన నియోజకవర్గ స్థాయి బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులకు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ కో ఆర్డినేటర్ ఆదర్శ్ రెడ్డి, నియోజకవర్గ ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు.పాల్గొన్నారు

# సౌర విద్యుత్‌తో విద్యుత్ బిల్లులకు ఉపశమనం





### మణుగూరు విద్యుత్ ఉపకేంద్రంలో సేవా సేతు అవగాహన సదస్సు

### సబ్సిడీ, రుణ సౌకర్యం, దరఖాస్తు విధానంపై వినియోగదారులకు అవగాహన

**భద్రాద్రి కొత్తగూడెం( మణుగూరు) అక్టోబర్ 3 (ప్రభాత ఉదయం)**

ప్రధానమంత్రి సూర్య ఘర్ ఉచిత విద్యుత్ పథకంపై గృహ విద్యుత్ వినియోగదారులకు అవగాహన కల్పించేందుకు శనివారం మణుగూరు విద్యుత్ ఉపకేంద్రం ప్రాంగణంలో సేవా సేతు అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు జరిగిన ఈ అవగాహన సదస్సుకు వినియోగదారుల నుంచి మంచి స్పందన లభించింది. ఈ సందర్భంగా సహాయ విభాగీయ ఇంజినీర్ ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ.. సౌర విద్యుత్ వినియోగం ద్వారా గృహ విద్యుత్ ఖర్చులను గణనీయంగా తగ్గించుకోవచ్చని తెలిపారు. ప్రధానమంత్రి సూర్య గృహ పథకం ద్వారా ప్రభుత్వం అందిస్తున్న రాయితీని అర్హులైన గృహ వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పథకంలో చేరేందుకు దరఖాస్తు చేసుకునే విధానం, సౌర విద్యుత్ వ్యవస్థ ఏర్పాటుకు అవసరమైన ప్రక్రియ, బ్యాంకుల ద్వారా రుణ సౌకర్యం పొందే విధానం, ప్రభుత్వం అందించే రాయితీ వివరాలను అధికారులు వినియోగదారులకు వివరించారు. సౌర విద్యుత్ ఏర్పాటు వల్ల కలిగే ప్రయోజనాలు, విద్యుత్ పొదుపు, భవిష్యత్‌లో విద్యుత్ వ్యయాన్ని తగ్గించుకునే అవకాశాలపై అవగాహన కల్పించారు. అలాగే పథకానికి సంబంధించిన వినియోగదారుల సందేహాలను అధికారులు స్వయంగా నివృత్తి చేశారు. సౌర విద్యుత్ ఏర్పాటుకు సంబంధించిన సాంకేతిక అంశాలు, రుణ ప్రక్రియ, రాయితీ పొందే విధానంపై స్పష్టత ఇచ్చారు. కార్యక్రమంలో సహాయ విభాగీయ ఇంజినీర్ ఉమామహేశ్వరరావుతో పాటు సహాయ ఇంజినీర్లు జ్యోతి, జ్యోతి, నాలుగు మండలాలకు చెందిన సహాయ ఇంజినీర్లు, ఉప ఇంజినీర్లు, బ్యాంకు అధికారులు, సౌర విద్యుత్ సంస్థల ప్రతినిధులు, విద్యుత్ శాఖ సిబ్బంది, వినియోగదారులు పాల్గొన్నారు. లయన్స్ క్లబ్ అధ్యక్షుడు దొబ్బల వెంకటప్పయ్య కూడా కార్యక్రమానికి హాజరయ్యారు. సౌర విద్యుత్ వైపు అడుగులు వేయాలి పర్యావరణ పరిరక్షణతో పాటు విద్యుత్ వ్యయాన్ని తగ్గించుకునేందుకు సౌర విద్యుత్ వినియోగం ఎంతో ఉపయోగకరమని అధికారులు పేర్కొన్నారు. అర్హులైన గృహ విద్యుత్ వినియోగదారులు ప్రధానమంత్రి సూర్య గృహ పథకాన్ని సద్వినియోగం చేసుకొని తమ ఇళ్లపై సౌర విద్యుత్ వ్యవస్థలను ఏర్పాటు చేసుకోవాలని పిలుపునిచ్చారు.



## పోలీస్ అధికారులకు ఘన సత్కారం

### ప్రజలతో సత్సంబంధాలే లక్ష్యంగా పరిచయ వేదిక కార్యక్రమం

**కూకట్ పల్లి, అక్టోబర్ 3 (ప్రభాత ఉదయం)**

సనత్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధి నుంచి బాలానగర్ డివిజన్ పరిధిలోకి వచ్చిన నేపథ్యంలో పోలీసు అధికారులకు స్వాగతం పలుకుతూ జింకలవాడ సామాజిక భవనంలో పరిచయ వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఆర్ నగర్ ఏసీపీ, బాలానగర్ డివిజన్ ఏసీపీ నరేష్ రెడ్డి, బాలానగర్ పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్ఓ స్వామి గౌడ్‌లను స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులు ఘనంగా సన్మానించారు. అధికారులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తూ శాలువాలు కప్పి సత్కరించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పోలీసు శాఖ ప్రజలకు మరింత చేరువ కావడానికి, ప్రజా సమస్యలను సత్వరమే పరిష్కరించడానికి ఇటువంటి పరిచయ వేదికలు ఎంతగానో దోహదపడతాయని పేర్కొన్నారు. పోలీసు అధికారులు, ప్రజలు, కాలనీ సంక్షేమ సంఘాల మధ్య సమన్వయం పెంపొందించడం ద్వారా శాంతిభద్రతల పరిరక్షణతో పాటు నేరాల నియంత్రణకు మరింత కృషి చేయవచ్చని అన్నారు. బాలానగర్ డివిజన్ పరిధిలో ప్రజలకు ఎలాంటి సమస్యలు ఎదురైనా పోలీసు అధికారుల దృష్టికి తీసుకువచ్చి, వాటి పరిష్కారానికి సమష్టిగా కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో భరత్‌నగర్ కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులతో పాటు కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఏ బ్లాక్ అధ్యక్షుడు డాక్టర్ పి. నాగిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకుడు తూము ఎల్లారావు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు అశోక్ ముదిరాజ్, శ్రీనివాస్, వెంకటేష్ యాదవ్, సుధాకర్ రెడ్డి, కన్నయ్య, రాజు, పెద్ద రామ్ రెడ్డి తదితరులు పాల్గొని పోలీసు అధికారులకు శుభాకాంక్షలు తెలియజేశారు.



## దివ్యాంగులు వయోవృద్ధులతోపాటు ఆటో డ్రైవర్ల సమస్యలు పరిష్కరిస్తా

### భద్రాచలం సబ్ కలెక్టర్ మృణాల శ్రేష్ట

**భద్రాచలం, అక్టోబర్ 03(ప్రభాత ఉదయం)**

వివిధ సమస్యల కోసం కార్యాలయానికి వచ్చే దరఖాస్తుదారుల సమస్యలు పరిష్కరించడానికి కృషి చేస్తానని భద్రాచలం సబ్ కలెక్టర్ మృనాల శ్రేష్ట అన్నారు. శనివారం పౌర కేంద్రీకృత పరిపాలనలో భాగంగా, తన కార్యాలయం వెలుపల వయోవృద్ధులు దివ్యాంగుల నుండి వ్యక్తిగతంగా వినతిపత్రాలను స్వీకరించి, నిబంధనల ప్రకారం తక్షణ చర్య తీసుకుంటామని అన్నారు. అనంతరం భద్రాచలంలోని జెడ్.పి.హెచ్.ఎస్ (బాలికల పాఠశాల)ను సందర్శించి, 8-10 తరగతుల విద్యార్థినులతో వారి చదువులు, మధ్యాహ్న భోజనం పాఠశాల సౌకర్యాల గురించి వారితో చర్చించిన తర్వాత వారికి కొన్ని సూచనలు సలహాలు ఇస్తూ 12వ తరగతి తర్వాత ఉద్యోగావకాశాల కోసం ఐఐటి-జెఇఇ, నీట్ మరియు సియుఇటి పరీక్షలకు సన్నద్ధం కావాలని, ఆన్‌లైన్ వనరులను పొందడానికి, ఏఐ , మైక్రోసాఫ్ట్ ఆఫీస్ ప్రాథమికాలను నేర్చుకోవడానికి కంప్యూటర్ ల్యాబ్‌ను పూర్తిగా ఉపయోగించుకోవాలని వారిని ప్రోత్సహించారు. శారీరక, మానసిక దృఢత్వం కోసం తప్పనిసరిగా క్రీడలలో పాల్గొనాలని వారికి సూచించారు. అనంతరం బ్రిడ్జ్ పాయింట్ ఆటో స్టాండ్ వద్ద ఆటో డ్రైవర్లను కలిసి, భీమా కవరేజ్, సురక్షిత డ్రైవింగ్, వారి పిల్లల విద్య, స్టాండ్ సమీపంలో తాగునీరు , మరుగుదొడ్ల లభ్యత, మరియు వారు ఎదుర్కొంటున్న ఇతర సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




### ఆర్ఎంపీ వైద్యుడి నిర్లక్ష్యంతో

## ఆరేళ్ల బాలుడు మృతి

### కలెక్టర్‌కు బాధిత తండ్రి ఫిర్యాదు

**తప్పుడు వైద్యంతో బాలుడు 'నాని' ప్రాణం తీశారని కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రం సమర్పణ**

**ఘటనపై సమగ్ర విచారణ జరిపి నివేదిక ఇవ్వాలని డీఎంహెచ్ఓకు కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ ఆదేశం**

**జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 03(ప్రభాత ఉదయం):**



ఆర్ఎంపీ వైద్యుడి నిర్లక్ష్యపు వైద్యం ఆరేళ్ల బాలుడి ప్రాణాలను బలితీసుకుందని ఆరోపిస్తూ బాధిత తండ్రి జిల్లా కలెక్టర్‌ను ఆశ్రయించారు. మల్దకల్ మండలం తాటికుంట గ్రామానికి చెందిన బోయ ఎల్లప్ప తన కుమారుడు నాని (6) మృతికి కారణమైన ఆర్ఎంపీ మహేందర్ గౌడ్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్‌కు వినతిపత్రం అందజేశారు.

**ఫిర్యాదులోని ప్రధానాంశాలు:**

బాధితుడు ఎల్లప్ప తెలిపిన వివరాల ప్రకారం... సెప్టెంబర్ 4న తన కుమారుడు నానికి జ్వరం రావడంతో గ్రామంలోని ఆర్ఎంపీ మహేందర్ గౌడ్ వద్దకు తీసుకెళ్లారు. రక్త నమూనాలు సేకరించిన ఆర్ఎంపీ, బాలుడికి మలేరియా, టైఫాయిడ్ ఉన్నాయని చెప్పినప్పటికీ ఎలాంటి ల్యాబ్ రిపోర్టులు ఇవ్వలేదు. అదే రోజు సాయంత్రం బాలుడికి బాటిల్ ఎక్కించి, రెండు ఇంజెక్షన్లు ఇచ్చి ఇంటికి పంపించారు.

ఇంటికి వెళ్లిన కొద్దిసేపటికే బాలుడు తీవ్రంగా వాంతులు చేసుకోవడంతో ఆర్ఎంపీకి సమాచారం అందించారు. ఆయన వచ్చి బాలుడి శరీరంపై నీళ్లు పోసి, పరిస్థితి విషమించడంతో వెంటనే గద్వాలకు తీసుకెళ్లాలని సూచించారు. గద్వాలలోని వైద్యులు గతంలో ఇచ్చిన మందులు, రిపోర్టులు అడగ్గా... ఆర్ఎంపీకి ఫోన్ చేసినా స్పందించలేదు. దీంతో బాలుడిని అత్యవసరంగా కర్నూలు ఆస్పత్రికి తరలించగా, అక్కడ చికిత్స పొందుతూ సెప్టెంబర్ 6న బాలుడు మృతి చెందాడు.

**చర్యలు తీసుకోవాలని డిమాండ్:**

గతంలోనూ సదరు ఆర్ఎంపీ అరకొర వైద్యం వల్ల గ్రామంలో మరణాలు సంభవించాయని, ప్రశ్నించినందుకు ఆర్ఎంపీతో పాటు ఆయన సోదరుడు తమను బెదిరిస్తున్నారని ఎల్లప్ప ఆవేదన వ్యక్తం చేశారు. ప్రాణాలు తీస్తున్న ఆర్ఎంపీపై చర్యలు తీసుకోవాలని, తమ కుటుంబానికి రక్షణ కల్పించాలని కోరారు.

**కలెక్టర్ స్పందన - డీఎంహెచ్ఓకు ఆదేశాలు:**

బాధితుడి వినతిపై సానుకూలంగా స్పందించిన జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్, ఈ ఘటనపై సమగ్ర విచారణ జరిపి తక్షణమే నివేదిక సమర్పించాలని జిల్లా వైద్యారోగ్య శాఖాధికారి (డీఎంహెచ్ఓ)కి ఉత్తర్వులు జారీ చేశారు. అధికారుల విచారణ నివేదిక ఆధారంగా బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోనున్నట్లు తెలుస్తోంది.



## కొండాపురం గ్రామాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేస్తా

### కొండాపురం గ్రామ అభివృద్ధికి చారిత్రాత్మక ముందడుగు

### రూ. 1.05 కోట్లతో పలు అభివృద్ధి 4పనులకు శంకుస్థాపన

### నూతన బస్సు సర్వీస్ ప్రారంభించిన గద్వాల ఎమ్మెల్యే బండ్ల

**గద్వాల జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 3 ( ప్రభాత ఉదయం)**

ప్రజలకు అవసరమైన సంక్షేమ పథకాలను వారి ఇంటి వద్దకే అందించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి అన్నారు. కేటిదొడ్డి మండలం కొండాపురం గ్రామ సమగ్ర అభివృద్ధి, ప్రజల సంక్షేమాన్ని ధ్యేయంగా పెట్టుకుని రూ. 1.05 కోట్ల అంచనా వ్యయంతో చేపడుతున్న పలు అభివృద్ధి, సంక్షేమ పనులకు శనివారం గద్వాల నియోజకవర్గ శాసనసభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి శంకుస్థాపన చేసి, పనులను ప్రారంభించారు. నూతన గ్రామ పంచాయతీ భవనం, ప్రాథమిక వైద్య సేవల కోసం నూతన హాస్పిటల్ భవనం, మహిళల సాధికారతకు మహిళా సమైక్య భవనం, ఉపాధి రంగానికి వర్క్ షెడ్, రైతుల ధాన్యం భద్రపరచుకోవడానికి పంట గోదాం, గ్రానూ ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు రక్షణగా కాంపౌండ్ వాల్ నిర్మాణాలకు గద్వాల ఎమ్మెల్యే శంకుస్థాపనలు చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...గ్రామ ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు ఎల్లప్పుడూ ప్రాధాన్యత ఇస్తామని, ప్రతి సమస్యను దశలవారీగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. ఎస్సీ వాడలోని అర్హులైన పేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్లు అందేలా కచ్చితంగా చర్యలు తీసుకుంటామని, ఇళ్ల కోసం ఎదురుచూస్తున్న అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వం ద్వారా ఇల్లు మంజూరు అయ్యేలా తన వంతు కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.

**5 గ్రామాలకు నెరవేరిన చిరకాల వాంఛ -- నూతన బస్సు సౌకర్యం:**

కొండాపురం, వెంకటాపురం, పాగుంట, ముసలదొడ్డి మరియు ఇర్కిచేడు గ్రామాల ప్రజల దశాబ్దాల కల నెరవేరుస్తూ నూతన ఆర్ టి సీ బస్సు సర్వీస్‌ను ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. ఈ రవాణా సౌకర్యం అందుబాటులోకి రావడం వల్ల గ్రామీణ విద్యార్థులకు, రైతులకు, రోజువారీ వ్యాపారులకు ఎంతగానో లబ్ధి చేకూరుస్తుందన్నారు.

**గ్రామ సర్పంచ్ ను అభినందించిన ఎమ్మెల్యే**

కొండాపురం గ్రామాభివృద్ధికి గ్రామ సర్పంచ్ ఎస్. పవన్ కుమార్ రెడ్డి చేస్తున్న కృషిని ఎమ్మెల్యే ప్రత్యేకంగా అభినందించారు. గ్రామ ప్రజల అవసరాలను గుర్తించి పలు అభివృద్ధి పనులను ముందుకు తీసుకెళ్తున్న సర్పంచ్ కృషిని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో కొండాపురం గ్రామ సర్పంచ్ పవన్ కుమార్‌రెడ్డి, మార్కెట్ యార్డు చైర్మన్ కుర్వ హన్మంతు, సర్పంచ్ ల సంఘం అధ్యక్షులు రాజశేఖర్, మాజీ ఎంపీపీ విజయ్ కుమార్ , నాయకులు, తదితరులు పాల్గొన్నారు.







# సేవా సేతు అభియాన్‌కు విశేష స్పందన

### నేడు సూర్యగర్ పథకం కోసం అందుబాటులో అధికారులు

**రాజేంద్రనగర్, అక్టోబర్ 3(ప్రభాత ఉదయం)**

ప్రధానమంత్రి సూర్య ఘర్ ముఫ్త్ బిజిలి యోజన పథకం కోసం ఆసక్తిగల వినియోగదారులు దరఖాస్తు చేసుకోవటానికి ఆదివారం అధికారులు అందుబాటులో ఉంటారని రాజేంద్రనగర్ విద్యుత్ డివిజన్ డి ఈ రత్నాకరావు తెలిపారు. శనివారం శివరాంపల్లిలోని విద్యుత్ కార్యాలయంలో సూర్య గర్ పథకం దరఖాస్తు కోసం ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ప్రజల నుండి విశేష స్పందన లభించిందన్నారు. సుమారు 33 మంది సందర్శించి పథకం పై అవగాహన తెలుసుకున్నారన్నారు. విద్యుత్ శాఖ అధికారులు, సోలార్ కంపెనీ ప్రతినిధులు, బ్యాంక్ అధికారులు ఆదివారం అందుబాటులో ఉంటారని ఈ పథకంపై నివృత్తి చేసుకొని జీరో బిల్లు కరెంటు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఏడీఈ సత్యనారాయణ, అసిస్టెంట్ ఇంజనీర్ రమ్య తదితరులు పాల్గొన్నారు

# చింతల్మెట్ హస్తాల వీరన్న గుట్ట దేవాలయం భూములను కాపాడాలి



చింతల్ మెట్ హస్తాల వీరన్న గుట్ట వద్ద మాట్లాడుతున్న చేవెళ్ల ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి



కబ్జాకు గురైన గుండం ను పరిశీలిస్తున్న చేవెళ్ల ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి, బీజేపీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు పంతంగి రాజ్ భూపాల్ గౌడ్ లు



హస్తాల వీరన్న గుట్ట వద్ద కు వచ్చిన ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్ కు వినతి పత్రం అందచేస్తున్న స్థానికులు

## ఎంపీ, ఎమ్మెల్యే, నాయకులు

**బుద్వేల్, అక్టోబరు 3 (ప్రభాత ఉదయం)**

రాజేంద్రనగర్ నియోజకవర్గం చింతల్ మెట్ హస్తాల వీరభద్ర స్వామి దేవాలయం (వీరన్న గుట్ట) కు చెందిన నాలుగు ఎకరాల భూమిని యదావిదిగా దేవాలయానికే ఉ ఒడేటట్లు చూడాలని చేవెళ్ల ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి కోరారు. చింతల్ మెట్ లోని పురాతన హస్తాల వీరన్న దేవాలయం ను శనివారం ఆయన బీజేపీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు పంతంగి రాజ్ భూపాల్ గౌడ్, బీజే పీ నాయకులు వై.శ్రీధర్, తోకల శ్రీనివాస్ రెడ్డి, ఎన్ మల్లారెడ్డి, బొక్క బాల్ రెడ్డి, పి మల్లేశ్ యాదవ్, జి బాబురావు తదితరులతో కలిసి పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... ఉప్పర్ పల్లి చింతల్ మెట్ హస్తాల వీరన్న గుట్ట భూములను కబ్జా చేసి హిందు సమాజాన్ని అవమానపరుస్తున్నారన్నారు. నాలుగు ఎకరాలు దేవాలయానికి ఉందని దేవాదాయశాఖ ఈఓ రమాదేవి, ఇన్స్ పెక్టర్ మోహన్ రెడ్డి లు చెబుతున్నప్పటికి ప్రభుత్వం స్పందించడం లేదన్నారు. నాలుగు ఎకరాలుగా ఉన్న ప్రాంతం నేడు ఒక ఎకరానికి తగ్గిపోయిందన్నారు. చివరకు గుండం ను కూడా కబ్జా



హస్తాల వీరన్న గుట్ట వద్ద పోలీసుల బందోబస్తు

చేశారన్నారు. కబాలను తొలగించాలని లేని పక్షంలో బీజేపీ చూస్తు ఊరుకునేది లేదన్నారు. ప్రభుత్వం, పోలీస్ యం త్రాంగం మజ్లిస్ కు భయపడుతుందా.. అని ఎద్దేవా చేశారు. ఈ విషయమై నగర పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్ తో ఫోన్ లో మాట్లాడటం జరిగిందన్నారు. త్వరలోనే దేవాలయం భూములలో వెలసిన అక్రమణలను తొలగిస్తామని ఆయన చెప్పడం జరిగిందన్నారు. ఎంపీ వెంట బీజేపీ నాయకులు ఎన్ మల్లారెడ్డి, ఎం కొమురయ్య, పి మల్లేశ్ యాదవ్, జి బాబురావు, స్థానిక నాయకులు ఉన్నారు.

**హస్తాల వీరన్న గుట్ట ను సందర్శించిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ :**

చింతల్ మెట్ హస్తాల వీరన్న గుట్ట దేవాలయాన్ని శనివారం రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్, హైదర గూడ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు సామ ఇంద్రపాల్ రెడ్డి తో కలిసి సందర్శించారు. ఈ సందర్భం గా స్థానికులు ఆయన కు దేవాలయ భూములను కాపాడాలని వినతి పత్రం అందజేశారు.

**సంఘటన స్థలానికి చేరుకున్న బహదూర్ పుర ఎమ్మెల్యే మహ్మద్ ముబీన్ :**

హస్తాల వీరన్న గుట్ట గుండం లో నిర్మించిన మదర్సా ప్రహరి గోడ ను కూల్చివేయడానికి హైడ్రా అధికారులు, పోలీసులు, దేవాదాయ శాఖ అధికారులు చింతల్ మెట్ కు చేరుకోవడంతో సమాచారమందుకున్న బహదూర్ పుర ఎమ్మెల్యే మహ్మద్ ముబీన్ చింతల్ మెట్ కు చేరుకుని పోలీసులతో మాట్లాడారు. సర్వే చేసిన అనంతరం స్థలం ఎవరిదో తేల్చాలన్నారు.

**రాజేంద్రనగర్ ఏసీపీ తుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో గట్టి బందోబస్తు :**

హస్తాల వీరన్న గుట్ట వద్ద దేవాలయ భూములు కబ్జా కు గురైనావని బీజేపీ నాయకులు, కబ్జాలను కూల్చవద్దని మజ్లిస్ నాయకులు చింతల్మెట్ కు చేరుకోవడం తో ఎలాంటి గొడవలు జరుగకుండ రాజేం ద్రనగర్ ఏసీపీ తుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో అత్తాపూర్ ఇన్స్ పెక్టర్ ఎ సీతయ్య తదితరులు గట్టి బం దోబస్తు ఏర్పాటు చేశారు.



## 4 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారిని స్వర్ణకుమారి

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 3(ప్రభాత ఉదయం)**

రంగారెడ్డి జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ స్వర్ణకుమారి శనివారం జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆరుట్ల, మాడ్గుల, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఇర్విన్ , యాచారం లను ఆకస్మికంగా సందర్శించారు. ఓ పి, ఐ పి రిజిస్టర్లు, మందుల నిల్వ, కోల్డ్ చైన్, ల్యాబ్ సేవలు, సిబ్బంది హాజరు, పారిశుధ్యం, ఎన్ సి డి, టి బి , ఇమ్యునైజేషన్ సేవలను పరిశీలించారు.ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని సిబ్బందికి సూచించారు.ఈ తనిఖీలలో హెల్త్ సూపర్వైజర్లు, సంబంధిత ప్రాథమిక ఆరోగ్య కేంద్రా ల మెడికల్ ఆఫీసర్లు, ఏఎన్ఎం లు, ఆశా , ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.




## మున్సిపల్ ఆదాయంపై దృష్టి సారించండి

**జడ్చర్ల మున్సిపల్ కమిషనర్ గిరీష్ కుమార్**

**పన్నులు, ట్రేడ్ లైసెన్స్, నక్ష, ఎస్ ఐ ఆర్ పై సమీక్ష**

**జడ్చర్ల, అక్టోబర్ 3( ప్రభాత ఉదయం)**

మున్సిపల్ ఆదాయం పెంపొందే విధంగా అధికారులు, సిబ్బంది పనిచేయాలని జడ్చర్ల మున్సిపల్ కమిషనర్ గిరీష్ కుమార్ సూచించారు. శనివారం మున్సిపల్ కార్యాలయంలో అధికారులు, సిబ్బంది సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ.సమావేశంలో ప్రధానంగా ప్రాపర్టీ ట్యాక్స్, ట్రేడ్ లైసెన్స్, నక్ష, ఎస్ ఐ ఆర్ తదితర అంశాలపై చర్చించారు. ఆయా అంశాల్లో చేపట్టాల్సిన చర్యలు, పురోగతి, ప్రజలకు అందించాల్సిన సేవలు తదితర విషయాలపై కమిషనర్ అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. ఆస్తి పన్ను వసూళ్లను సమర్థవంతంగా నిర్వహించాలని, పన్నుల చెల్లింపుపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. అలాగే మున్సిపల్ పరిధిలోని వ్యాపార సంస్థలు నిబంధనల ప్రకారం ట్రేడ్ లైసెన్సులు పొందేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. నక్షకు సంబంధించిన అంశాలను నిబంధనల ప్రకారం పరిశీలించి, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సేవలు అందించాలని సూచించారు. ఎస్ ఐ ఆర్ ప్రక్రియకు సంబంధించి కూడా కమిషనర్ అధికారులు, సిబ్బందికి పలు సూచనలు, సలహాలు అందించారు. క్షేత్రస్థాయిలో పనులను సమన్వయంతో నిర్వహిస్తూ, అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రజల నుంచి వచ్చే సమస్యలు, దరఖాస్తులపై వేగంగా స్పందించి పరిష్కారం చూపాలని సూచించారు.ఈ సమావేశంలో రెవెన్యూ ఆఫీసర్ సలాం, రెవెన్యూ ఇన్స్పెక్టర్ నాగేష్, శానిటరీ ఇన్స్పెక్టర్ శివశంకర్ పాటు మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## స్వాన్ లేక్ అలుగు సమస్య పరిష్కారంలో బండి రమేష్ కృషి అనిర్వచనీయం

**స్వాన్ లేక్ అపార్ట్మెంట్ సభ్యులు, కూకట్ పల్లి నియోజకవర్గ ప్రజలు**

**కూకట్ పల్లి ప్రజా సమస్యల పరిష్కారంలో బండి రమేష్ ముందడుగు**

**ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సమస్య పరిష్కార దశలో వచ్చి క్రెడిట్ తీసుకోవడం సరికాదు: గాదె శివ**

**కూకట్ పల్లి, అక్టోబర్ 3 (ప్రభాత ఉదయం)**



స్వాన్ లేక్ అపార్ట్మెంట్కు సంబంధించిన నాలా, అలుగు సమస్య పరిష్కార దిశగా చర్యలు కొనసాగుతున్న నేపథ్యంలో, ఈ సమస్యపై గత కొంతకాలంగా కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్, కమ్మ కార్పొరేషన్ చైర్మన్ బండి రమేష్ కృషి అనిర్వచనీయం అని, కూకట్ పల్లి నియోజకవర్గ చెరువుల సుందరీకరణ మాత్రమే కాదు, గత కబ్జాలను కూడా విడిపించిన ఘనత మన చైర్మన్ బండి రమేష్ కి చెందుతుంది అని కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు గాదె శివ కూకట్ పల్లి ప్రజానీకానికి తెలియజేశారు. స్వాన్ లేక్ అపార్ట్మెంట్ అసోసియేషన్ సభ్యులు, ప్రజలతో,అపార్ట్మెంట్ సభ్యులతో పలుమార్లు మాట్లాడి వారి సమస్యలను తెలుసుకోవడంతో పాటు, సంబంధిత అధికారులతో చర్చించి నాలా సమస్యకు శాశ్వత పరిష్కారం చూపించేందుకు బండి రమేష్ కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి నిరంతరం కృషి చేశారని గాదె శివ తెలిపారు. నాలా విస్తరణకు అవసరమైన చర్యలు చేపట్టేలా అధికారులతో సమన్వయం చేసి, సమస్య పరిష్కారానికి మార్గం సుగమం చేశారని, ప్రస్తుతం అధికారుల పర్యవేక్షణలో సంబంధిత పనులు కొనసాగుతున్నాయని ఆయన పేర్కొన్నారు. అయితే సమస్య పరిష్కార దశకు చేరుకున్న సమయంలో కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆ ప్రాంతాన్ని పరిశీలించి, సమస్య పరిష్కారమవుతోందని ప్రకటించడం పట్ల తమ అభ్యంతరాన్ని వ్యక్తం చేస్తున్నామని గాదె శివ అన్నారు.ప్రజా సమస్య పరిష్కారానికి ఎవరు ఎంత కష్టపడ్డారో, వారి కృషికి తగిన గుర్తింపు ఉండాలి. గతంలో ఎమ్మెల్యే చేసిన పనులకు ఆయనకు క్రెడిట్ ఉ ఒడాలి. అదే విధంగా, ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ తరఫున బండి రమేష్ ప్రజలతో మమేకమై, అధికారులతో సమన్వయం చేస్తూ పరిష్కారానికి కృషి చేసిన సమస్యలకు కూడా ఆ కృషికి తగిన గుర్తింపు ఉండాలి" అని గాదె శివ స్పష్టం చేశారు. గతంలో ఎన్నో సంవత్సరాలుగా....గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో పరిష్కారం కాని సమస్యపై స్వాన్ లేక్ అపార్ట్మెంట్ సభ్యులు చేసిన విజ్ఞప్తులను పరిగణనలోకి తీసుకుని, వారితో నిరంతరం సంప్రదింపులు జరుపుతూ సమస్య పరిష్కారానికి బండి రమేష్ చేసిన కృషిని అపార్ట్మెంట్ సభ్యులు కూడా అభినందిస్తున్నారని తెలిపారు. ప్రజా సమస్యలపై కేవలం ప్రకటనలు చేయడం కాకుండా, ప్రజల మధ్యకు వెళ్లి వారి సమస్యలను తెలుసుకుని, సంబంధిత అధికారులతో మాట్లాడి, పరిష్కారం వచ్చే వరకు నిరంతరం కృషి చేయడం ప్రజా నాయకత్వానికి నిదర్శనమని ఆయన అన్నారు. ఇలాంటి ప్రజా సమస్యల విషయంలో భవిష్యత్తులో ఎవరు కృషి చేశారో వారికి తగిన గుర్తింపు ఉ ఒడేలా రాజకీయ పక్షాలన్నీ వ్యవహరించాలని, ప్రజా సమస్యలను రాజకీయ క్రెడిట్ కోసం కాకుండా ప్రజల ప్రయోజనం కోసం పరిష్కరించాలని గాదె శివ విజ్ఞప్తి చేశారు.స్వాన్ లేక్ అపార్ట్మెంట్ నాలా సమస్య పరిష్కారానికి అలుపెరగని కృషి చేసిన బండి రమేష్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ప్రజలతో మమేకమై, వారి సమస్యలపై నిరంతరం పోరాడుతున్న నాయకుల కృషిని ప్రజలే గుర్తిస్తారు.



జలమండలిలో పదవి విరమణ చేసిన అధికారులు ఇబ్బందిని సన్మానించిన పరిపాలన అధికారులు

## జలమండలిలో 8 మంది ఉద్యోగులు పదవీ విరమణ

**హైదరాబాద్, అక్టోబర్ 3 (ప్రభాత ఉదయం)**

జలమండలిలో పనిచేస్తున్న ఎనిమిది మంది ఉద్యోగులు పదవీ విరమణ పొందారు. శనివారం ఖైరతాబాద్ లోని బోర్డు ప్రధాన కార్యాలయంలో పదవి విరమణ చేసిన అధికారులు, సిబ్బంది ఘనంగా సత్కరించి వీడ్కోలు పలికారు. పదవీ విరమణ ద్వారా లభించే గ్రాట్యూటీ వంటి తదితర ప్రయోజనాలు చెక్కు రూపంలో అందజేశారు.ఈ కార్యక్రమంలో పీ అండ్ ఏ సీజీఎం సురేష్, జీఎం సరస్వతి పాటు పలువురు ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.



## అడ్వకేట్ హుస్సేన్‌కు ఘన సన్మానం

**అభినందించిన టిపిసిసి అధ్యక్షులు బండి రమేష్**

**కూకట్పల్లి, అక్టోబర్ 3 (ప్రభాత ఉదయం)**

తెలంగాణ ప్రభుత్వం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మేడ్చల్--మల్కాజ్గిరి జిల్లా వక్ఫ్ పరిరక్షణ, సమన్వయ కమిటీ సభ్యుడిగా అడ్వకేట్ హుస్సేన్ నియమితులైన సందర్భంగా, కూకట్పల్లి నియోజకవర్గం మూసాపేట్లోని రాయల్ ఫంక్షన్ హాల్లో అభినందన, సన్మాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్, కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్, తెలంగాణ రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ చైర్మన్ బండి రమేష్ హాజరై, అడ్వకేట్ హుస్సేన్‌ను ఘనంగా సన్మానించి, ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ, వక్ఫ్ ఆస్తుల పరిరక్షణ, సంబంధిత అంశాల సమన్వయంలో అడ్వకేట్ హుస్సేన్ తన బాధ్యతలను చట్టపరమైన పరిధిలో నిజాయితీ, నిబద్ధత, పారదర్శకతతో నిర్వర్తించాలని ఆకాంక్షించారు. ఆయనకు ప్రభుత్వం అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ మంచి పేరు తీసుకురావాలని శు భాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పుష్పారెడ్డి, బ్లాక్ అధ్యక్షులు, డివిజన్ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, ముస్లిం మైనారిటీ నాయకులు, మసీదు ముస్లిం కమిటీల ప్రతినిధులు,న్యాయవాదులు, వివిధ సంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గొని అడ్వకేట్ హుస్సేన్‌ను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా అడ్వకేట్ హుస్సేన్ మాట్లాడుతూ, తనను ఈ బాధ్యతకు ఎంపిక చేసిన తెలంగాణ ప్రభుత్వం, జిల్లా యంత్రాంగం, పార్టీ నాయకులు, సీనియర్ నాయకులు,న్యాయవాదులు, కమ్యూనిటీ పెద్దలకు కృతజ్ఞతలు తెలిపారు. తనకు అప్పగించిన బాధ్యతలను చట్టపరమైన పరిధిలో నిజాయితీగా, అంకితభావంతో, పారదర్శకంగా నిర్వహిస్తానని తెలిపారు. అడ్వకేట్ హుస్సేన్‌కు నూతన బాధ్యతల్లో విజయం చేకూరాలని కార్యక్రమానికి హాజరైన నాయకులు, కార్యకర్తలు, ప్రముఖులు ఆకాంక్షించారు.



## సమస్యకే చెక్ పెట్టడమే.. భాస్కర్ నాయక్ నైజం..!

**హామీ ఇచ్చిన 24 గంటల్లోనే తాగునీటి సమస్యకు పరిష్కారం**

**జడ్చర్ల, అక్టోబర్ 3( ప్రభాత ఉదయం)**

ప్రజా సమస్యలను తన దృష్టికి తీసుకువస్తే వెంటనే స్పందించి పరిష్కరించడమే తన లక్ష్యమని భాస్కర్ నాయక్ మరోసారి చాటుకున్నారు. జడ్చర్ల మున్సిపాలిటీలోని 5వ వార్డులో నెలకొన్న తాగునీటి సమస్యను స్థానికులు భాస్కర్ నాయక్ దృష్టికి తీసుకెళ్లారు. వార్డు ప్రజలకు తాగునీటి ఇబ్బందులు ఎదురవుతున్న విషయాన్ని తెలుసుకున్న ఆయన వెంటనే స్పందించారు.తాగునీటి సమస్యను పరిష్కరిస్తానని స్థానికులకు హామీ ఇచ్చిన భాస్కర్ నాయక్.. హామీ ఇచ్చిన 24 గంటలు పూర్తికాకముందే నూతన బోరు వేయించి తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపించారు. దీంతో రోజులుగా తాగునీటి కోసం ఇబ్బందులు పడుతున్న వార్డు ప్రజలకు ఉపశమనం లభించింది.ప్రజా సమస్యల పరిష్కారంలో మాటలకే పరిమితం కాకుండా, ఇచ్చిన హామీని తక్షణమే అమలు చేయడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. సమస్యను చెప్పిన వెంటనే స్పందించి, గడువు దాటకముందే బోరు ఏర్పాటు చేయడం అభినందనీయమని వారు పేర్కొన్నారు.తాగునీటి కోసం ఇబ్బందులు పడుతున్న ప్రజలకు సొంత చొరవతో అండగా నిలిచి సమస్యను పరిష్కరించడంతో స్థానికులు భాస్కర్ నాయక్‌ను లి"అపర భగీరథుడు"లిగా కొనియాడారు. ప్రజల అవసరాలను గుర్తించి తక్షణమే స్పందించే నాయకత్వం తమకు ఎంతో ఉపయోగకరంగా ఉందని వారు పేర్కొన్నారు. "సమస్య చెప్పగానే స్పందన.. హామీ ఇచ్చిన వెంటనే పరిష్కారం" అన్న రీతిలో 5వ వార్డులో తాగునీటి సమస్యకు బోరు ఏర్పాటు చేయడం స్థానికంగా చర్చనీయాంశంగా మారింది. తాగునీటి సమస్య పరిష్కారంతో వార్డు ప్రజలు భాస్కర్ నాయక్‌కు కృతజ్ఞతలు తెలిపారు.



## తెలంగాణ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల కోసం గ్రాడ్యుయేట్ ఓటర్ నమోదు

**అర్హత కలిగిన ప్రతి ఒక్కరూ ఓటర్ నమోదు చేసుకోవాలి... ముమ్మారెడ్డి ప్రేమ కుమార్**

**కూకట్ పల్లి, అక్టోబర్ 3 (ప్రభాత ఉదయం)**

కూకట్ పల్లి నియోజకవర్గం, మోతీనగర్ లో జనసేన నాయకులు ఏర్పాటు చేసిన ఎమ్మెల్సీ ఎన్నికల ఓటర్ నమోదు కార్యక్రమాన్ని జనసేన పార్టీ జాయినింగ్స్ కమిటీ కన్వీనర్ ముమ్మారెడ్డి ప్రేమకుమార్ ముఖ్యఅతిథిగా హాజర్యై కార్యక్రమానికి ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రేమకుమార్ మాట్లాడుతూ గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన అర్హత కలిగిన ప్రతి ఒక్కరు తమ ఓటర్ నమోదు చేసుకోవాలని అందుకు సంబంధిత వివరాలపై అవసరమైన సమాచారాన్ని జనసైనికుల నుండి పొందవచ్చు అని అన్నారు. మోతీనగర్ పరిసర ప్రాంతాల గ్రాడ్యుయేట్లు అందరూ కార్యక్రమానికి విచ్చేసి, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో కొల్లా శంకర్, బడే విశ్వేశ్వరరావు, ప్రభు చైతన్య అరేటి, మిరియాల చిట్టిబాబు, మత్తి శ్రీనివాసరావు, జనసేన కార్యకర్తలు, వీరమహిళలు పాల్గొన్నారు.

Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of DBC Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: MEKALA DAMODAR REDDY. "RNI. Title- Code: TELTEL12231**. Cell:9391089608